News Date	29-12-2017
Publication	Eenadu
Media Type	Newspapers
Publication Type	Regional Daily
Page No.	10
Language	Telugu
Edition	Hyderabad



2018లో ఆర్థిక విజయోస్తు!

మరో రెండు రోజుల్లో.. కొత్త ఏడాది వలకరించబోతోంది. ఈ నేపథ్యంలో.. 2017లో చేసిన ఆర్థిక పొరపాట్లను సరిదిద్దుకుంటూ.. మరింత ఆర్థిక విజయాన్ని సొంతం చేసుకునే దిశగా దృష్టి సారించాల్సిన సమయం ఇది. దీనికోసం పలువురు ఆర్థిక నిపుణులు ఇస్తున్న సూచనలు, సలహాలేమిటో చూద్దామా!

సొంత నిర్ణయం తీసుకోండి..

- దినేశ్ రోహిరా, ఫౌండర్, సీఈఓ, 5nance.com

సంప్రదాయ పద్ధతుల్లో పొదుపు చేసే రోజులు పోయాయి. ఎవరో చెప్పారని మదుపు చేయడం కాకుండా.. ఇప్పుడు మీ సొంతంగా ఆలోచించి పెంచుకోవాల్సిన అవసరం పెరిగింది. మారుతున్న పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. ఆర్థిక లక్ష్యాలన్నీ ఒకదానితో ఒకటి అనుసంధానమై ఉంటాయి. మీరు తీసుకొనే ఒక పొరపాటు నిర్ణయం మీ లక్ష్యాలన్నింటిపైనా ప్రభావం చూపిస్తుంది. మీ ఖర్చులపై నియంత్రణ పెంచుకునేందుకు ప్రయత్నించండి. దీనివల్ల మీరు ఎంత పొదుపు చేయగలుగుతున్నారో చూసుకోండి. వృథా ఖర్చులు తగ్గినప్పుడే పొదుపు పెరుగుతుందని మర్చిపోకండి. పెట్టుబడుల్లో కూడా వైవిధ్యం ఉండేలా చూసుకోండి. ప్రతి మూడు నెలలకోసారి మీ పెట్టుబడులను సమీక్షించుకోవడం అలవాటు చేసుకోండి. దీనివల్ల అదనంగా 2-3శాతం ఆర్జించేందుకు వీలవుతుంది. మీ లాభాలను ఎప్పుడు స్వీకరించాలో కూడా దీనివల్ల అర్థం అవుతుంది. దీర్ఘ కాలంలో మీ డబ్బు రాబోకాలు ఎలా ఉంటాయో చూసుకోండి. ముఖ్యంగా చుట్టాలకు సంబంధించిన చెల్లింపులకు ముందునుంచే ప్రణాళికలు వేసుకోండి. ఆర్థిక విజయాన్ని సాధించేందుకు ఎక్కువ ఆర్థికంటలు ఏర్పడుతున్నాయో గమనించండి. వాటిని అధిగమించేందుకు ప్రయత్నించండి.

దీర్ఘకాలాన్ని చూడండి...

- రామ్‌నాథ్ వేంకట్రేశ్వరన్, చీఫ్ మేనేజర్, ఎలిమనీ మ్యూచువల్

2017లో ఈక్విటీ మార్కెట్లు మంచి రాబడినిచ్చాయి. దీంతోచాలా మంది మదుపరులు స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడుల వైపు ఆకర్షితులవుతున్నారు. మొదటిసారి ఈక్విటీ మార్కెట్లో మదుపు చేసేవారు.. మార్కెట్‌లో స్థిరంగా రాబడి ఉండదు. మైగా హెచ్చుతగ్గులు ఉంటాయని తెలుసుకోవాలి. మార్కెట్లో దిద్దుబాటు వచ్చినా.. దీర్ఘకాలిక దృష్టితో మదుపు చేసేవారు పట్టించుకోకూడదు. మైగా మరింత మొత్తాన్ని మదుపు చేసేందుకు ప్రయత్నించాలి. భారత ఆర్థిక వ్యవస్థ పనితీరు ముసుముందు మెరుగ్గా ఉండే అవకాశం ఉంది. కొన్నాళ్లుగా మదుపరులు పట్టించుకోని రంగాలు 2018లో మంచి ఫలితాలను ఇచ్చే అవకాశం ఉంది.

ద్రవ్యోల్బణాన్ని అధిగమించండి..

- పీర్జాద రుస్తోమ్, చైర్మన్, అండ్ మైనేజింగ్ డైరెక్టర్ మెర్క్

కొన్ని ఖర్చులు ఎదురయినప్పటికీ మార్కెట్ సూచీలు కొత్త స్థాయిలను తాకుతున్నాయి. ప్రస్తుతం ద్రవ్యోల్బణాన్ని తట్టుకోవాలంటే.. ఉన్న ఏకైక పెట్టుబడి మార్గం.. ఈక్విటీలు. కాబట్టి, మంచి నాణ్యమైన షేర్లలో మదుపు చేయడానికి ప్రయత్నించాలి. ప్రస్తుతం మదుపరులు మంచి స్మాల్ క్యాప్ మైనేఆర్థను, మ్యూచువల్ ఫండ్ పథకాన్ని చూసుకోవాలి. 22శాతం మించి ఈపీఎస్ ఉన్న షేర్లను ఎంచుకోవాలి. వినియోగ ప్రవృత్తి లను ఉత్పత్తి చేసే పెద్ద కంపెనీలపై దృష్టి సారించాలి. 2018లో ఇవి మంచి లాభాలను అందించే అవకాశం ఉంది.

ఆరోగ్యానికి ప్రాధాన్యం..

- జగన్నాథన్, సీఎండీ, స్టార్ హెల్త్ అండ్ అల్లీడ్ ఇన్సూరెన్స్

ఖైద్య ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరికీ కచ్చితంగా ఆరోగ్య బీమా ఉండాల్సిందే. సాధారణ ఆరోగ్య బీమా పాలసీతోపాటు, క్రిటికల్ ఇలనెస్ కవర్, టాప్ అప్ప్లాన్‌తో పాలసీలను ఎంచుకోవాల్సిన అవసరం ఇప్పుడు ఎంతైనా ఉంది. బీటీతోపాటు ఇప్పుడు మధుమేహం, క్యాన్సర్, గుండెజబ్బులాంటి వాటికి ప్రత్యేక పాలసీలు అందుబాటులో ఉన్నాయి. అవసరాన్ని బట్టి బీటిని తీసుకోవాలి.

ఆధార్ అనుసంధానంతో..

- ఆశీశ్ కె శ్రీవాత్సవ, ఎండీ-సీఈఓ, పేమెంట్ మెడ్‌టెక్

ఈ ఏడాదిలో బీమా రంగం అనేక సాంకేతికతలను అందిపుచ్చుకొంది. కొత్త ఏడాదిలో ఇది మరింత పెరిగే అవకాశం ఉంది. దీంతోపాటు బీమా పాలసీలకు ఆధార్ అనుసంధానం చేయడం కూడా కొత్త ఏడాదిలో ముఖ్యమైన విషయమే. దీనివల్ల పాలసీల ఈ-కేవైసీ సమర్థంగా పూర్తవుతుంది. మైగా మోసాలకు ఆస్కారం కూడా తగ్గుతుంది.